



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

మంగళవారం 11 నవంబర్ 2025 పేజీలు 8




# వందేమాతరం స్ఫూర్తితో...

## దేశాభివృద్ధి కోసం పని చేయాలి



- దేశాన్ని ప్రమోట్ చేసేలా ప్రధాని మోదీ ఆలోచనలు
- నాలుగు దశల్లో ఏడాది పాటు వందేమాతరం 150 వసంతాల వేడుకలు
- వందేమాతరం 150 వసంతాల ఉత్సవాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి
- ప్రజలతో కలిసి వందేమాతర గేయాన్ని ఆలపించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ బ్యూరో, నవంబర్ 10, మేజర్ న్యూస్ :** వందేమాతరం స్ఫూర్తితో దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో సాంస్కృతిక శాఖ నిర్వహించిన వందేమాతరం 150 వసంతాల వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను తిలకించారు. మిగతా 2లో...

# దెబ్బతిన్న పంటలను

## పరిశీలించిన కేంద్ర బృందం

రైతులతో ముఖాముఖి మాట్లాడి
పంట నష్ట వివరాలు తెలుసుకున్న అధికారులు



వివరాలు 2లో

అంబాపురం, నైనవరం గ్రామాలకు

# కృష్ణానీరు వచ్చేనా..?

- ప్రభుత్వాలు మారినా గుక్కెడు మంచినీళ్ళ కోసం బిందెలతో పోరాటం
- వాటర్ ట్యాంకులతో ఇంకెన్నాళ్ళు
- ఇబ్బడి ముబ్బడిగా పుట్టుకొస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్లు
- అంబాపురం, నైనవరం వైపు జర చూడండి ఎమ్మెల్యే సారూ

వివరాలు 2లో




vijayawada MUNICIPAL CORPORATION

మలేరియా అంతం.. మనతోనే సాధ్యం...

దోమకాటును - నిర్లక్ష్యం చేస్తే అనారోగ్యం మరియు ప్రాణహాని



చిన్న చిన్న జాగ్రత్తలతో మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వ్యాధులను వ్యాప్తిచేయు దోమలను మనం పూర్తిగా నిరోధించవచ్చు

దోమల వృద్ధి చెందే ప్రదేశాలు




దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు




చెయ్యకూడనవి

1) మీ ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉంచకూడదు.
2) వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే అస్రద్ధ చేయకుండా డాక్టర్‌ను సంప్రదించవలెను.
3) దోమలు నియంత్రించు పద్ధతులు పట్ల ఆలసత్వం వహించకూడదు.
4) మీ ఇంట్లో పనికిరాని మరియు పగిలిపోయిన వస్తువులు ఉంచకూడదు.

దోమలు నివారణకు చెయ్యవలసినవి

1) ఫ్లవర్ పాట్స్, డ్రమ్ములు, కూలర్స్, టైర్లు లలో ఉన్న నీటిని వారానికి ఒకసారి తీసివేసి శుభ్రంచేసి మళ్ళీ నీరు నింపవలెను.
2) ప్రతి ఒక్కరు కీటక నాశిని మందు పూసిన దోమ తెరలు క్రింద నిద్రించి దోమ కాటునుండి రక్షణ పొందవలెను.
3) దోమలు కుట్టకుండా ఫుల్ హ్యాండ్స్, లాంగ్ ఫ్యాంట్స్ వాడి దోమకాటునుండి రక్షణ పొందవలెను.
4) మీ చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవలెను మరియు ఇంట్లో పనికిరాని వస్తువులను పగిలిపోయిన ప్లాస్టిక్ బక్కెట్లు, కుండలు ఇతర సామాగ్రిలేకుండా చూసి దోమలు వృద్ధి చెందకుండా చెయ్యవలెను.
5) మలేరియా లక్షణాలు కనిపించిన వెంటనే (జ్వరం, వణుకు, తలపోటు) డాక్టర్ సలహా ప్రకారం పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవలెను.

ప్రతి శుక్రవారం " డ్రై డే " పాటిద్దాం !
మలేరియా, డెంగ్యూ వ్యాధులను నివారిద్దాం !!

కమీషనర్, నగరపాలక సంస్థ విజయవాడ



## పునాదిపాడులో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కేంద్ర బృందం

### రైతులతో ముఖాముఖి మాట్లాడి పంట నష్ట వివరాలు తెలుసుకున్న అధికారులు

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** మొంథా తుపాను కారణంగా జిల్లాలో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు సోమవారం జిల్లాలోని కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామంలో అంతర మంత్రిత్వ కేంద్ర అధికారుల బృందం ఐఎంసిటి పర్యటించింది. వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ కె.పొన్నుసామి నేతృత్వంలో జల్ శక్తి మంత్రిత్వ శాఖ, ఎంఏ డిటిఈ, సిడబ్ల్యుసి, డైరెక్టర్ శ్రీనివాసు బైరీ, విద్యుత్ మంత్రిత్వ శాఖ, సీఈఏ, డిప్యూటీ డైరెక్టర్ ఆర్తి సింగ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్ కుమార్ మీనా వంటి కేంద్ర బృంద సభ్యులు పర్యటించారు. ఈ క్రమంలో వారు కంకిపాడు మండలం, పునాదిపాడు గ్రామం కంకిపాడు – ఉప్పులూరు ప్రధాన రహదారి పక్కన కౌలు రైతులు పిడిగిడి భరత్ బాబు, తూముల శ్రీనివాసరావు సాగుచేసి నేలవాలి దెబ్బతిన్న ఎంటియు 1318 వరి రకం పంటను బృందం పరిశీలించింది. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్, శాస్త్రవేత్త పాలడుగు సత్యనారాయణ జరిగిన పంట నష్టాన్ని అధికార బృందానికి వివరించారు. రైతు పొలంలోని బాగున్న వరి పంట కంకులు, దెబ్బతిన్న కంకులకు ఉన్న వ్యత్యాసాన్ని దుబ్బులను చూపించి గింజ నాణ్యతను చూపించారు. ప్రస్తుతం వరి పైరు గింజ గట్టిపడి కోత దశకు చేరుకుందని, అయితే నేలవాలి నేలను అంటిన కంకులు మొలకెత్తుతున్నట్లు, 80 శాతం పంట దెబ్బతిందని అధికారులకు వివరించారు. వరి పడిపోవడం వల్ల ప్రస్తుత పరిస్థితుల్లో అపరాల సాగుకు కూడా పరిస్థితులు అనుకూలంగా ఉండవని చెప్పారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి పంట నష్ట వివరాలు తెలుసుకున్న కేంద్ర బృందం. తాను 30 ఎకరాలలో కౌలుకు తీసుకుని సాగు చేశానని, తుపాను కారణంగా 80 శాతం పైగా నష్టం వాటిల్లిందని రైతు వివరిస్తూ ఇలాంటి పరిస్థితుల్లో కోతకు ఎక్కువ ఖర్చు అవుతుందని, సాధారణ పరిస్థితుల్లో కోత యంత్రంతో ఎకరానికి గంట సమయం పడుతుందని, కానీ ఈ పరిస్థితుల్లో మూడు నుంచి నాలుగు గంటల అదనపు సమయం పట్టి పెట్టిన పెట్టుబడి ఖర్చులు కూడా రావు అని రైతు అధికారుల ముందు గోడు వెళ్లబోసుకున్నాడు. ఇప్పటివరకు ఎకరానికి దాదాపు రూ.35 వేలు ఖర్చు చేశామన్నారు. పంట దిగుబడితో సంబంధం లేకుండా ఎకరానికి 20 బస్తాలు 75 కేజీలు కౌలు తప్పనిసరిగా భూ యజమానికి చెల్లించాల్సిందేనని రైతు తూముల శ్రీనివాసరావు కేంద్ర బృందానికి తెలిపారు. ధాన్యం దెబ్బతిని రంగు మారినా, మొలకెత్తినా కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని, పంట నష్ట పరిహారాన్ని కౌలు రైతులకు కూడా అందించాలని అక్కడకు వచ్చిన మండలంలోని రైతులు కేంద్ర బృందానికి ఈ సందర్భంగా విన్నవించారు. పైరు పడిపోయినా, ధాన్యం మొలకెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు ఏమేమి సూచనలు చేశారని బృందం అధికారులను ఆరా తీయగా, దీనిపై జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వివరణ ఇచ్చారు. పడిపోయిన పైరు లేదా తడిసిన ధాన్యం మొలకెత్తకుండా ఉండేందుకు ధాన్యంపై లీటరు నీటికి 5 గ్రాముల ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలని, అదేవిధంగా పడిపోయిన వరి దుబ్బులను నిలబెట్టి కట్టలుగా కట్టుకోవాలని వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ పై వివరణ ఇస్తూ ఇప్పటికే పూర్తిచేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో బృందం వెంట రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు పౌరసరఫరాల సంస్థ ఎండి ప్రత్యేక అధికారి ఎస్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, తుపాను జిల్లా నోడల్ అధికారి విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారిణి ఎన్ పద్మావతి, పౌరసరఫరాలు సంస్థ జిఎం టి శివరామ్ ప్రసాద్, ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త వ్యవసాయ శాస్త్రవేత్త సుధారాణి, కంకిపాడు మండల వ్యవసాయ అధికారి ఉషారాణి, రైతులు తదితరులు ఉన్నారు.

# వందేమాతరం స్ఫూర్తితో దేశాభివృద్ధి కోసం పని చేయాలి



(మొదటిపేజీ తరువాయి)

ప్రజలతో కలిసి వందేమాతరం గేయాన్ని ముఖ్యమంత్రి ఆలపించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."వందేమాతరం నినాదంతో స్వాతంత్ర్యోద్యమం చేపట్టారు.. అందర్నీ ఏకతాటి మీదకు తెచ్చిన గేయం వందేమాతరం. బెంగాల్లోని కంతలపారా అనే గ్రామంలో ఈ వందేమాతర గేయం పుట్టింది. బంకిమ్ చంద్ర ఛటర్జీ ఈ గేయాన్ని రూపొందించారు. మాతృభూమిని దేవతలా భావించి 'వందే మాతరం' పాట రాశారు. అది జాతీయ భావానికి తొలి జ్యోతి అయ్యింది. తన రచన 'ఆనందమఠం' నవల ద్వారా దీనిని ప్రజల్లోకి తీసుకొచ్చారు. ఆ తర్వాత కాలంలో వందేమాతరం గేయం స్వాతంత్ర్యోద్యమ సంగ్రామంలో జాతీయ భావాన్ని రగిలించింది. వందేమాతరం ఉద్యమ గేయంగా మారింది... ప్రజలందర్నీ ఏకం చేసింది. 1950 జనవరి 24న వందేమాతరానికి జాతీయ గేయం హోదా ఇచ్చారు. ఏడాది పాటు వందేమాతరం ఉత్సవాలు జరపాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. నాలుగు దశలుగా ఈ ఉత్సవాలు జరుపుకుంటున్నాం. ప్రతి భారతీయుడు అనునిత్యం ఈ గేయాన్ని నెమరువేసుకోవాలి. లాలా లజపతి రాయ్, బాల గంగాధర్ తిలక్, భగత్ సింగ్ వంటి వారికి ఈ గేయం స్ఫూర్తినిచ్చింది. వందేమాతరం గీతానికి బ్రిటీష్ వాళ్లు భయపడ్డారు... నిషేధించారు. అయినా ప్రజలు వెనుకడగు వేయలేదు. లాఠీఛార్జీలు, అరెస్టులు,తూటాలను ఎదుర్కొంటూ 'వందే మాతరం' అంటూ నినదిస్తూ వీధులలోకి వచ్చారు. ఉప్పెనలా ఉద్యమం సాగింది. స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా దేశం కోసం ఆ నినాదాన్ని వీడలేదు. చనిపోయేటప్పుడు కూడా వందేమాతరం అని నినదిస్తూ ప్రాణాలు వదిలారు. 1907లో బిపిన్ చంద్రపాల్ తెలుగు నేలపైనా వందేమాతర నినాదాన్ని వినిపించారు. ఈ విశిష్ట గేయానికి 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా వేడకలు జరుపుకుంటున్నాం. ఏడాది పాటు వందేమాతరం ఉత్సవాలు జరపాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. ఈ వేడుకలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పాటు జరుగుతాయి. మొత్తం నాలుగు దశలుగా ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాం. మొదటి దశ నవంబర్ 7 నుంచి 14 వరకు ప్రారంభ వారోత్సవంగా జరుపుతున్నాం. రెండో దశ – 2026 జనవరి 19 నుంచి 26 వరకు మూడో దశ – 2026 ఆగస్టు 7 నుంచి 15 వరకు... నాలుగో దశ – 2026 నవంబర్ 1 నుంచి 7 వరకు జరుపుకుందాం. 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ గేయం ఇచ్చిన స్ఫూర్తిని అనునిత్యం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని ముఖ్యమంత్రి చెప్పారు.

**దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా ప్రధాని ఆలోచనలు**

"ప్రతి భారతీయుడు గర్వించేలా ప్రధాని పాలన చేస్తున్నారు. మేకిన్ ఇండియా కార్యక్రమాలు ఓవైపు, యోగా వంటి కార్యక్రమాలు మరోవైపు చేపట్టి భారత దేశ కీర్తిని ప్రపంచం మొత్తం చాటారు. విశిష్టమైన ఈ గేయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కార్యక్రమం ప్రకటించిన ప్రధానికి ధన్యవాదాలు. మన సంస్కృతీ సాంప్రదాయాలను, మన పోరాటాలను, చరిత్రను ప్రపంచానికి తెలుపుతున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రధాని ఆలోచనలు చేస్తున్నారు. ప్రపంచ స్థాయి ఉత్పత్తులను మనం తయారు చేసుకోవాలి. 11వ స్థానంలో ఉన్న భారత దేశం.. ప్రస్తుతం నాలుగో అతిపెద్ద వ్యవస్థగా మారింది. మరికొన్ని రోజుల్లో 3వ వ్యవస్థగా మారుతుంది.

2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మారుస్తాం. పేదరికం పోవాలి.. అందరూ ఆరోగ్యంగా ఉండాలి. అందుకే వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ పాలసీని ప్రభుత్వం అమలు చేస్తోంది. దేశం నాకేమి ఇచ్చిందని కాదు.. దేశానికి నేనేం చేశానని ఆలోచిస్తే సమస్యలు పరిష్కారమవుతాయి. ప్రతి ఒక్క పౌరుడూ బాధ్యతగా ఉండాలి." అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు, ఏపీ సృజనాత్మకత–సాంస్కృతిక సమితి ఛైర్ పర్సన్ పొడపాటి తేజస్వినీ, కల్చరల్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అంబాపురం, నైనవరం గ్రామాలకు కృష్ణానీరు వచ్చేనా..?




> ప్రభుత్వాలు మారినా అంబాపురం వాసుల మంచినీటి కళ మాత్రం తీరడం లేదు. ఎన్నికల్లో మంచినీరు ఇస్తామని వాగ్దానాలిచ్చి ఎన్నికలయ్యాక ఆ ఊసే ఎత్తడం లేదంట. కృష్ణానది పక్కనే ఉన్నా గుక్కెడు మంచినీళ్ల కోసం వాటర్ ట్యాంకుల వైపు దీనంగా ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఇదే అదునుగా భావించిన కొంతమంది వ్యాపారులు ఇబ్బడి ముబ్బడిగా ఎటువంటి అనుమతులు లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉన్నాయి.

**ప్రభుత్వాలు మారినా గుక్కెడు మంచినీళ్ళ కోసం బిందెలతో పోరాటం**

**వాటర్ ట్యాంకులతో ఇంకెన్నాళ్ళు**

**ఇబ్బడి ముబ్బడిగా పుట్టుకొస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్లు**

**అంబాపురం, నైనవరం వైపూ జర చూడండి ఎమ్మెల్యే సారూ**

**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** అంబాపురం, నైనవరం గ్రామం.. పచ్చటి పొలాలతో ఎంతో అందమైన పల్లెటూరు. కృష్ణానది పక్కనే ఉన్న గుక్కెడు నీళ్ల కోసం నిత్యం పోరాటం చేయాల్సిన పరిస్థితి. అంబాపురం, నైనవరం గ్రామాల్లో వేలాది మంది ప్రజలు నివసిస్తున్నారు. ఇప్పటికీ బోరు వాటరే వీళ్ళకు ఆధారం. ఆ నీళ్ళు ఉప్పగా ఉంటాయి కాబట్టి తాగడానికి ఎందుకు పనికిరావు. కాబట్టే చాలామంది దగ్గర లోని మినరల్ వాటర్ ప్లాంట్ల వద్దే నీళ్ళు కొంటుంటారు. మరికొంతమంది వాటర్ ట్యాంకులు వచ్చినప్పుడు పట్టుకొని తాగుతుంటారు. అయితే గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న వల్లభనేని వంశీ అంబాపురం గ్రామానికి మంచినీళ్ళు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో 50 లక్షలతో పైపులైన్లు నిర్మాణం జరిపించారు. కాని ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావడం వలన కృష్ణా వాటర్ కు కలెక్షన్ ఇచ్చే ప్రక్రియ ఆగిపోయింది. ఆ తర్వాత ఎమ్మెల్యేగా వచ్చిన యార్లగడ్డ వెంకట్రావు 18 నెలలైనా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. అయితే స్థానికంగా ఉన్న వైసిపి నేతలు జిల్లా కలెక్టర్ లక్ష్మీశాను పలుమార్లు కలిసి గ్రామంలో మంచినీటి కష్టాలు తీర్చాలని వినతిపత్రాలు ఇచ్చినా ఇప్పటిదాకా పట్టించుకోవడం లేదని చెబుతున్నారు.ఇబ్బడి ముబ్బడిగా మినరల్ వాటర్ ప్లాంట్లుఉప్పునీరు తాగక చాలామంది మినరల్ వాటర్ ప్లాంట్ల వైపు చూస్తున్నారు. సాధారణంగా అంబాపురం, నైనవరం గ్రామాల్లో వేల మంది నివసిస్తుండడంతో వారి మంచినీటి కష్టాలను కొంతమంది వ్యాపారులు క్యాష్ చేసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటికి సరైన అనుమతులు లేవనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జరగకూడనిది జరిగితే అప్పుడు మేల్కొనే అధికారులు ముందస్తుగా అంబాపురం, నైనవరం గ్రామాల్లో ని మినరల్ ప్లాంట్లకు అనుమతులు ఉన్నాయో లేదో పరిశీలించాలని కోరుతున్నారు గ్రామస్థులు. అదేవిధంగా కృష్ణావాటర్ ను అంబాపురం, నైనవరం గ్రామాలకు అందించేలా ఎమ్మెల్యే చొరవతీసుకోవాలని కోరుతున్నారు.







# ‘డిజైనర్ శారీ మేళా’లో దేశంలోని అత్యుత్తమ నేతలను ప్రదర్శిస్తోన్న తనైరా





**విజయవాడ, నవంబర్ 10, మేజర్ న్యూస్:** టాటా ఉత్పత్తి అయిన తనైరా, లబ్బీపేటలోని విజయవాడ స్టోర్‌లో నగరవాసులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ‘డిజైనర్ శారీ మేళా’ను నిర్వహించింది. భారతదేశం వ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందిన చేనేత చీరల ఆకర్షణీయమైన ఎంపికను ఒకే చోట ఆవిష్కరించింది. ఈ ప్రదర్శన అధునాతనత, వారసత్వం, చక్కటి కళాత్మకతను ప్రతిబింబించే విశిష్టమైన డిజైనర్ డ్రెప్‌లను ఒకచోట చేర్చింది. స్వచ్ఛమైన పట్టు, జరీ నేత నుండి భారతదేశ వస్త్ర వారసత్వాన్ని వేడుక జరుపుకునే సాంప్రదాయ డిజైన్ల వరకు, ఈ మేళా కాంజీవరం, బనారసి, పటాన్ పటోలా, గద్వాల్, సౌత్ సిల్క్, చందేరి, మహేశ్వరి, పైథాని వంటి ప్రసిద్ధ నేత వస్త్రాల యొక్క అద్భుతమైన శ్రేణిని ప్రదర్శిస్తుంది, ప్రతి సృష్టి పరిపూర్ణత అందించేలా రూపొందించబడింది, సాంస్కృతిక ప్రతిధ్వనితో సమృద్ధిగా ఉంటుంది. ఎంపిక చేసిన వస్త్రాలపై 40% వరకు ఆకర్షణీయమైన తగ్గింపు ఆఫర్లతో, ఈ డిజైనర్ శారీ మేళా భారతదేశ నేత సంప్రదాయాల యొక్క కాలాతీత అందాన్ని సంక్లిష్టంగా రూపొందించిన కళాఖండాల ద్వారా గౌరవిస్తుంది. కొనుగోలుదారులు ఇప్పటికే ఉన్న ఆఫర్లపై 10% వరకు అదనపు తగ్గింపుతో బహుళ కొనుగోళ్లపై అదనపు ప్రయోజనాలను పొందవచ్చు. పండుగ సీజన్, గ్రాండ్ వేడుకలు, ట్రౌసో లేదా ఆలోచనాత్మక బహుమతి కోసం అనువైన ఈ మేళా, కళాత్మకత గొప్ప విలువను కలిసే ఒక ఆహ్లాదకరమైన అనుభవానికి వాగ్దానం చేస్తుంది. మూడు విశాలమైన అంతస్తులలో విస్తరించి ఉన్న ఈ స్టోర్ విశాలమైన, ఆలోచనాత్మకంగా రూపొందించిన ఓపెన్-బ్రౌజింగ్ అనుభవాన్ని అందిస్తుంది, తనైరా యొక్క అద్భుతమైన చీర కలెక్షన్ లను అన్వేషించడానికి వినియోగదారులను ఆహ్వానిస్తుంది. స్టోర్‌లోని అద్భుతమైన మగ్గం ఏర్పాటు, సందర్శకులను చేతితో నేసే మాయాజాలాన్ని దగ్గరగా చూడటానికి ఆహ్వానిస్తుంది, తనైరా కలెక్షన్ ల హృదయంలో అత్యంత కీలకంగా ఉన్న చేతివృత్తులవారికి నివాళులర్పిస్తుంది. పరిజ్ఞానం ఉన్న బృందం మద్దతుతో, నాణ్యత పట్ల టాటా యొక్క శాశ్వత నిబద్ధతతో, స్టోర్ ప్రతి సందర్శన వ్యక్తిగతంగా, చిరస్మరణీయంగా అనిపిస్తుంది. ‘డిజైనర్ శారీ మేళా’ ఈ స్ఫూర్తిని ఒడిసిపడుతుంది, సంప్రదాయం, కాలాతీత గాంభీర్యం రెండింటికీ విలువనిచ్చే అభిమానుల కోసం పునర్నిర్మించిన భారతీయ కళాత్మకతను వేడుక జరుపుకుంటుంది.

# నేడు బర్రంకులలో ఉచిత వైద్య శిబిరం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా బర్రెంకుల గ్రామంలో గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. సోమవారం ఉదయం ఎమ్మెల్యే కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ నెల 11వ తేదీ ఉదయం 9గంటల నుంచి 3గంటల వరకూ నాగాయలంక మండలం బర్రంకులలో పీఏసీఎస్ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రేపల్లె సంజీవని హాస్పిటల్ అండ్ ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ శిబిరంలో ఎముకలు, కీళ్ళు, నేత్ర పరీక్షలు, జనరల్ చెకప్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి అతిథులుగా తెలుగు – సంస్కృత అకాడమి అధ్యక్షులు ఆర్.డి.విల్సన్, ఆప్తా వ్యవస్థాపక సభ్యులు, అమెరికా శ్రీనివాస చందు, పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావు, మార్క్ ఫెడ్ ఛైర్మన్ బండి రామకృష్ణ, ప్రముఖులు నాయకులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, సొసైటీ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, డీసీ వైస్ ఛైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, సర్పంచ్ ఆవుల రేవతి, టీసీ అధ్యక్షులు ఆవుల ధర్మ వెంకట నరసయ్య, కమిటీ ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## హజ్రత్ సయ్యద్ షాబుఖారి బాబా ఉరుసు నిర్వహణపై సమీక్ష

### లక్షలాది భక్తుల రద్దీ దృష్ట్యా అన్ని శాఖల అధికారులతో త్వరలో సమీక్ష సమావేశం నిర్వహించనున్న కలెక్టర్


**జి కొండూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొండపల్లి లోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా 429వ ఉరుసు మహోత్సవాలు డిసెంబర్ 29, 30, 31 తేదీలలో జరగనున్నాయి. ఈ ఉరుసు మహోత్సవ ఏర్పాట్ల పై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సోమవారం నాడు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి శాతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉరుసు మహోత్సవానికి లక్షలాదిగా వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు, భద్రత ప్రమాణాలు, ఇతర అంశాలపై చర్చించారు. ఆస్థాన పీఠాధిపతులు సూఫీ అల్తాఫ్ బాబా ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించాలి, ఎలాంటి ఏర్పాట్లు చేయాలి అనే పలు అంశాలపై చర్చించారు. ఏర్పాట్లపై ముఖ్యంగా రోడ్లు, త్రాగునీరు, పారిశుధ్యం, కాలినడకదారి, వాహనాల పార్కింగ్, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి భద్రత, అంశాలపై త్వరలో అన్ని శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ లక్ష్మి శా నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ షుబ్లీ, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

### మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**జి కొండూరు మేజర్ న్యూస్ :** పట్టణంలోని వివేకానంద హైస్కూలులో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రారంభించారు. పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్, విజయవాడకు చెందిన వైద్యులు రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ముందుజాగ్రత్తలు తీసుకుంటూ, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయిస్తూ, తగు ఆరోగ్య నియమాలు పాటిస్తే అకస్మాత్తుగా వచ్చే ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందన్నారు. మంచి ఆహారపు అలవాట్లు, ప్రతిరోజూ వ్యాయామంతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. ఈ సందర్భంగా మైలవరం మండలంలోని పుల్లూరు గ్రామానికి చెందిన మహిళ కె.రాజమ్మ ఆయాసం ఎక్కువగా ఉండి బాధపడుతూ ఉండగా ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆదేశించారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.




## మోటో జి67 పవర్‌ను ఆవిష్కరించిన మోటరోలా

**విజయవాడ, నవంబర్ 10, మేజర్ న్యూస్ :** మొబైల్ టెక్నాలజీలో ప్రపంచ అగ్రగామి, భారతదేశ ప్రముఖ ఏఐ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన మోటరోలా, సోమవారం 15కె విభాగంలో భారీ 7000ఎంఏహెచ్ బ్యాటరీతో తన అత్యుత్తమ కెమెరా ఫోన్ మోటో జి67 పవర్ ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరికరం సెగ్మెంట్‌లో అన్ని కెమెరాల నుండి 4కె వీడియో రికార్డింగ్‌తో అత్యుత్తమ 50ఎంపి సోనీ లిటియా 600 కెమెరా, స్లిమ్ డిజైన్ కోసం సిలికాన్ కార్బన్ టెక్నాలజీతో కూడిన భారీ 7000ఎంఏహెచ్ బ్యాటరీ, శక్తివంతమైన స్నాప్‌డ్రాగన్ 7ఎస్ జెన్ 2 ప్రాసెసర్, గొరిల్లా గ్లాస్ 7ఐ, ఎం ఐ ఎల్ -810హెచ్‌తో సెగ్మెంట్‌లో అత్యధిక మన్నిక, అద్భుతమైన 6.7” 120 హెచ్ జెడ్ ఎఫ్ హెచ్ డి + డిస్ప్లే, అన్నీ అల్ట్రా-ప్రీమియం పాంటోన్ క్యూరేటెడ్ వీగన్ లెదర్ డిజైన్‌తో చుట్టబడి ఈ సెగ్మెంట్‌ను పునర్నిర్వచిస్తుంది. మోటో జి67 పవర్ 12వ నవంబర్ 2025, 12 పిఎం. నుండి Flipkart, Motorola.in, ప్రముఖ రిటైల్ స్టోర్లలో కేవలం రూ.14,999 ప్రత్యేక లాంచ్ ధరకు అమ్మకం ప్రారంభమవుతుంది.

## బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ పునః ప్రవేశం




**విజయవాడ, నవంబర్ 10, మేజర్ న్యూస్ :** బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ మరొక మహత్తరమైన సంచికతో పునఃప్రవేశం చేస్తోంది. ఇక్కడ ఫ్యాషన్, సృజనాత్మకత, సాంస్కృతిక సమాగమం జరిగి, ‘ద వన్ ఎండ్ ఓన్లీ’ వేదికను సృష్టిస్తుంది. ఫ్యాషన్ తదుపరి స్థాయికి ఇది రంగాన్ని సిద్ధం చేస్తుంది. ట్రెండ్స్ తరచూ మారుతూ పోయే ఈ ప్రపంచంలో, ఈ ఫ్యాషన్ టూర్ ఒక సాహసోపేతమైన మార్గాన్ని అనుసరిస్తూ, ఫ్యాషన్ను ముందుకు తీసుకుపోయేందుకు దిశానిర్దేశం చేయటాన్ని మళ్ళీ కల్పన చేసి, ‘ఫ్యాషన్స్ నెక్స్ మూవ్’ను పునర్నిర్వచిస్తుంది. బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ వేదికల పై ఇది ప్రారంభం అవుతుంది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో మరోసారి తన శక్తిని ఏకం చేస్తూ, ఫ్యాషన్ టూర్ భారతదేశపు అగ్రశ్రేణి డిజైనర్లు, ప్రఖ్యాతి చెందిన స్టైల్ ఐకన్లను, ఫ్యాషన్ ప్రపంచంలో సంచలనాన్ని మునుపెన్నడూ లేని విధంగా సంచలనం సృష్టించేట్లు కలిపి ముందుకు తీసుకువస్తుంది. షాహిద్ కపూర్, తమన్నా భాటియాలతో కలిసి డిజైనర్లు ఫాల్గుణీ, షేన్ పీకాక్ లు పాల్గొని ‘ద ఫ్యూచర్వేర్స్ ఆఫ్ ఫ్యాషన్’తో గుర్గావ్లో ఫ్యాషన్ అనుభవాల భవిష్యత్తును అనావృతం చేస్తూ ఈ టూర్ ఒక దిశను నిర్దేశిస్తుంది.

## సాహితీవేత్త అందెశ్రీ మృతికి ఎమ్మెల్యే సంతాపం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సుప్రసిద్ధ కవి అందెశ్రీ (అందె యెల్లయ్య) మృతి తెలుగు సాహిత్య రంగానికి తీరని లోటు అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చదువు లేకపోయినా అందెశ్రీకి సహజ కవితనం అబ్బి “మాయమై పోతున్నడమ్మా మనిషన్న వాడు..” లాంటి ఎన్నో అజరామరమైన గీతాలను రచించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ.. రచించారని తెలిపారు. విజయ భాస్కర్ రచించిన సృష్టిగర్భ కావ్య ఆవిష్కరణ సభలో ఆయనను కలువగా, తనపై అభిమానం చూపారన్నారు. అందెశ్రీ మృతికి తన ప్రగాఢ సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## ప్రార్థనామందిరానికి టేబుల్, కుర్చీల బహూకరణ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్థానిక నారాయణరావునగర్ లోని జీసస్ గాస్పెల్ మినిస్ట్రీ ఆఫ్ ఇండియా వారి ప్రార్థనా మందిరాన్ని జనసేన నేత ఎపి.చంద్రశేఖరరావు ప్రారంభించి టేబుల్, కుర్చీలను బహూకరించారు. క్రీస్తుబోధనలు మానవాళికి శాంతిని చేకూరుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దైవసేవకురాలు కొడాలి నవమణి, మిరియాల జితేంద్ర, కైతేపల్లి భానుప్రకాష్, కుమారి, మేరి, కరుణమ్మ, ప్రేమకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మలూరు శివాలయంలో ప్రత్యేక పూజలు




పామర్రు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నిమ్మలూరు గ్రామంలో ఏంచేసియున్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత నాగేశ్వరస్వామి వారి దేవస్థానంలో వేద పండితులచే కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, స్వామివారికి విశేష అలంకారం, సహస్రదీపోత్సవం కార్యక్రమాలు జరిగాయి. రిటైర్డ్ ఈవో సుబ్రహ్మణ్యం, మేనేజర్ వెంకటేశ్వరరావు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వేకనూరు ఆలయంలో లక్ష తులసి దళార్చన



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : వేకనూరులో కొలువై ఉన్న సంతాన వెంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి లక్షతులసీ పూజ చేశారు. కార్తీక మాస పంచమ తిది మూడవ సోమవారం పురస్కరించుకొని మండల పరిధిలోని వేకనూరు లో వేంచేసి ఉన్న సంతాన వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు స్వామివారికి ఎక్కువ జామునే విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించి భక్తుల సహకారంతో లక్ష తులసీ దళార్చనతో విశేషంగా అందించారు ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు సేకరించారు

## అక్రమ గ్రావెల్ తవ్వకాలపై రెవిన్యూ అధికారులు దాడులు



వత్సవాయి నవంబర్ 10 మేజర్ న్యూస్ : మండలంలోని మక్కపేట రెవెన్యూ పరిధిలో అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు జరుగుతున్నట్లు వచ్చిన రహస్య సమాచారం మేరకు మండల రెవెన్యూ శాఖ అధికారులు ఆదివారం రాత్రి మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మక్కపేట గ్రామానికి చెందిన మూడు ట్రాక్టర్లు ఒక జెసిపిని అదుపులోకి తీసుకున్నట్లు మండల తాసిల్దార్ జి. వెంకటేశ్వరరావు తెలిపారు. మైనింగ్ అక్రమ రవాణాలో పట్టుబడ్డ వాహనాలను సీజ్ చేసి రెవెన్యూ కార్యాలయంలో ఉంచినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మైనింగ్ ఇసుక అక్రమ రవాణా చేసినట్లయితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.



మండలంలో ఇసుక గ్రావెల్ మైనింగ్ అక్రమ రవాణా పట్ల జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణాకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మండలంలోని కన్నేవీడు ఇందుగపల్లి ఆలూరుపాడు పోలంపల్లి తదితర గ్రామాల్లో ఎక్కువగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పోలీసుల సహకారంతో నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని తాసిల్దార్ తెలిపారు.

## నూతన వస్త్ర బహూకరణ వేడుకల్లో ఎమ్మెల్యే వసంత



జి.కొండూరు మేజర్ న్యూస్ : ఇబ్రహీంపట్నం మండలంలోని కిలేశపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ముప్పా సాంబయ్య కుమార్తె నూతన వస్త్ర బహూకరణ వేడుకల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ సోమవారం పాల్గొన్నారు. చిన్నారి లాస్యను ఆశీర్వదించి, వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించండి




విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించమని విజయవాడ నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను, విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో అధికారులందరూ పరిశీలించాలని, అర్జీదారులకు వారి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం అందిస్తామన్న భరోసాని ఇవ్వడమే కాకుండా సత్వరమే అందించేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 19 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 6, ఇంజనీరింగ్ 6, రెవెన్యూ 2, పబ్లిక్ హెల్త్ 1, విఏఎస్ 4 మొత్తం కలిపి 19 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (జనరల్) ఏ. రవీంద్రరావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్,చీఫ్ ఇంజనీర్ ఐ/సి పి సత్యకుమారి, ఇంచార్జ్ పర్యవేక్షణ ఇంజనీర్ వర్క్స్ శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్,డిఎఫ్ఓ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి.

# తెలుగు సాహిత్యానికి వెలుగు బాట సీపీ బ్రౌన్



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : తెలుగు భాషా సాహిత్యానికి వెలుగు బాట వేసిన మహనుభావుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బ్రౌన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రౌన్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రౌన్ స్ఫూర్తితో తెలుగు భాష పరిరక్షణకు తెలుగు వారంతా నడుము కట్టాలని పిలుపునిచ్చారు. 2009లో లండన్ లోని కెన్సాల్ గ్రీన్ స్మశాన వాటికలో ఉన్న బ్రౌన్ సమాధి దురావస్థ చూసి లండన్ తెలుగు సంఘం ద్వారా రూ.రెండు లక్షలు ఖర్చుపెట్టి పునరుద్ధరింప చేశామని బుద్ధప్రసాద్ తెలిపారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ద్వారా బ్రౌన్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేసిన వెంటనే అంగీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సాహితీవేత్త డాక్టర్ గుడిసేవ విష్ణు ప్రసాద్, యువ నాయకుడు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు, తోట శ్రీనివాసరావు, ఎనుముల నాగేశ్వరరావు, యర్రంశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

పామర్రు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని యలకుర్రు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో 2024-2025 సంవత్సరానికి గాను 126 మంది పాల రైతులకు 1,45,779 రూపాయలను బోనస్ పంపిణీ చేశారు. సంఘ అధ్యక్షులు కోడె ఉమామహేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొని రైతులకు యూనియన్ ద్వారా 4 నెలలకు ఒక సారి బోనస్ ఇవ్వడం, మూగ జీవాలకు ఉచితంగా వైద్యం చేయడం, ఉత్తమ సెమెన్ అందించడం, క్షీర బంధు, కళ్యాణమస్తు, ప్రతిభ వంటి ఎన్నో పథకాలను అందించడం ద్వారా పాడి రైతులకు యూనియన్ చేస్తున్న పనులు వివరిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, జిల్లా పాలకవర్గ సభ్యులు వేమూరి సాయి వెంకట రమణ, పామర్రు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్



చిట్టూరి దామోదర కృష్ణ గోపీనాథ్, సూపర్ వైజర్ కైలా రమేష్, పాలక వర్గ సభ్యులు, పాల ఉత్పత్తి దారులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# మూడవ కార్తీక సోమవారం కళకళలాడిన ఆలయాలు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : కార్తీక మాస భక్తి జ్వాలలు అగ్రస్థాయికి చేరుకున్నాయి. మూడవ కార్తీక సోమవారం సందర్భంగా వేకువ జాము నుంచే దేవాలయాలు భక్తజనులతో నిండిపోయాయి. తెల్లవారుజామునే భక్తులు కృష్ణా నది లో స్నానాలు చేసి శివాలయాలకు తరలివచ్చారు. ఓం నమశ్శివాయ నినాదాలతో క్షేత్రాలు మార్మోగాయి.ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్రార్చనలు ఘనంగా నిర్వహించగా, ఆలయ ప్రాంగణాలు దీపాలంకరణలతో ప్రకాశవంతంగా అలరించాయి. భక్తులు దీపధారణ చేస్తూ దీపాల నైవేద్యాలు సమర్పించారు. మహిళలు దీపాలతో, పుష్పాలతో శివ పూజలు నిర్వహించి కుటుంబ సౌఖ్యం కోరుకున్నారు. అవనిగడ్డ పరిసర ప్రాంతాల్లోని ప్రధాన శైవక్షేత్రాలు భక్తజనంతో కిక్కిరిశాయి. భక్తుల సౌకర్యార్థం దేవస్థానాలు ప్రత్యేక క్యూలైన్లు, అన్నప్రసాద వసతులు ఏర్పాటు చేశాయి. సాయంత్రం సమయంలో వేలాది దీపాలతో ఆలయాలు మెరిసిపోవడంతో కార్తీక సోమవారం భక్తి శోభ మరింత పెరిగింది. స్థానిక రాజరాజేశ్వరి సహిత రాజశేఖర్ స్వామి వారి దేవస్థానంలో భక్తులు భారీగా తరలివచ్చి ఆలయ ఆవరణలో, ఉసిరి చెట్టు వద్ద కార్తీక దీపాలను వెలిగించి స్వామి వారిని దర్శించుకునేందుకు బారులు తీరారు సాయంత్రం భక్తుల సమక్షంలో ఆకాశ దీపాన్ని ఆవిష్కరించారు. మండల పరిధిలోని ఉభయ ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో పార్వతి దేవి అమ్మవారికి విశేష పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు దక్షిణ చిరువోలు లంక కృష్ణానది పాయల నడుమ స్వయంగా వెలిసిన బాల శివ శంకర్ భగవాన్ ఆలయాలకు భక్తులు పోటెత్తి స్వామివార్లకు అభిషేకాలు అర్చనలు పూజలు నిర్వహించి భక్తులు సామూహికంగా లలిత సహస్ర నామ పారాయణం లింగాష్టకం పారాయణం చేశారు సందర్భంగా బాల శివ శంకర భగవాన్ ఆలయములో నిర్వాహకులు గుడిసేవ విజయలక్ష్మి 4వేల మంది భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు. రాజశేఖర్ స్వామి వారి దేవస్థాన ప్రధాన అర్చకులు సాయి పవన్ కుమార్ ఆధ్వర్యంలో



స్వామివారిని త్రిసులేశ్వర స్వామిగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వాహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు) బాల శివ శంకర్ భగవాన్ ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మి లు భక్తులకు కావలసిన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. కార్తీక మాస పూజోత్సవాలను పురస్కరించుకొని ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించగా శైవ క్షేత్రాలు అన్నీ శివనామస్మరణతో ఉదయం సాయంత్రం మారుమోగాయి.

# గ్రామస్తుల సహకారంతో రహదారుల విస్తరణ





**గన్నవరం మేజర్ న్యూస్ :** వివిధ గ్రామాల్లో కుచించుకుపోయిన ప్రధాన రహదారులను గ్రామస్తుల సహకారంతో, వారి ఆమోదం మేరకు విస్తరిస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో పిఏసిఎస్ లో రూ. 1.10 కోట్ల ఖర్చుతో చేపట్టిన కల్యాణమండపం నిర్మాణానికి సోమవారం ఉదయం కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం తో కలిసి యార్లగడ్డ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు నున్న గ్రామంలోని ప్రధాన రహదారులు విస్తరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గ్రామస్తుల సహకారంతో ఈ గ్రామంలోని ప్రధాన రహదారులను 100 అడుగుల వెడల్పుతో విస్తరించేందుకు యోచిస్తున్నట్లు చెప్పారు. పిఏసిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన కళ్యాణ మండపాన్ని ఏసీ కళ్యాణమండపంగా అభివృద్ధి చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత ఈ గ్రామంలో 2024 ఎన్నికల్లో తొలిసారి టీడీపీకి 1500 ఓట్లు మెజార్టీ వచ్చిందని ఇంతటి మెజార్టీ ఇచ్చిన గ్రామస్తులకు ఈ సందర్భంగా యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలోని పిఏసిఎస్ లను ప్రత్యేక దృష్టితో చూసి ఎక్కువ నిధులు మంజూరు చేయాలని నెట్టెం రఘురాం కు విజ్ఞప్తి చేశారు. గన్నవరంలో ట్రామా కేంద్రం ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథార్టీకి ఇప్పటికే ప్రతిపాదన పంపించినట్లు ఎమ్మెల్యే వెంకట్రావు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో రెవిన్యూ రికార్డులు భారీ స్థాయిలో టాంపరింగ్ గురైనందున పరిపాలన సౌలభ్యం కోసం నియోజకవర్గంలోని 4 మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని మంత్రులకు విజ్ఞప్తి చేసినట్లు యార్లగడ్డ వివరించారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి చేయంగా ముందుకు సాగుతున్నట్టు ఎమ్మెల్యే తేల్చి చెప్పారు.

## ఐటీకి చిరునామాగా విశాఖ
## లోకేష్ కృషితో రాష్ట్రానికి పెట్టుబడులు
## గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**ఐటీ కి చిరునామాగా విశాఖ**

రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వ హయాంలో విశాఖపట్నం ఐటీకి చిరునామాగా మారనుందని ఎమ్మెల్యే వెంకట్రావు నమ్మకాన్ని వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో గూగుల్ డాటా కేంద్రం ఏర్పాటు అయిన తర్వాత మరెన్నో డేటా సెంటర్లు ఏర్పాటు అవుతాయని తద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని యార్లగడ్డ ధీమా వ్యక్తం చేశారు. పెట్టుబడులు రావాలంటే సుస్థిర ప్రభుత్వం ఉండటంతోపాటు, ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు నమ్మకం ఉండాలని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వంలో కోడిగుడ్లు పిల్లలు అంటూ ఐటీ మంత్రి కాలక్షేపం చేయగా, ప్రస్తుత ఐటి మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించెందుకు, ఇతోదికంగా కృషి చేస్తున్నారని, లోకేష్ కృషి వల్ల రాష్ట్రంలో పెద్దసంఖ్యలో ఐటీ సంస్థలు ఏర్పాటు అవుతున్నాయని యార్లగడ్డ వివరించారు.

రాజకీయాల్లో విమర్శలు సహజమైనప్పటికీ హుందాతనం ఉండాలన్నారు. ఈ సందర్భంగా రూ.39.46 లక్షలు డివిడెంట్ల రూపంలో సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, పిఏసిఎస్ చైర్మన్ కలకోటి శ్రీనివాసరెడ్డి టీడీపీ నాయకులు గోడళ్ల చిన్న రామారావు, పామర్తి శ్రీనివాస్, గంప శ్రీనివాస్, మాధు శివరాం ప్రసాద్, గుజ్జర్లపూడి బాబురావు, కోటిరెడ్డి, సుదీప్ రెడ్డి, మేడేపల్లి రమ, శ్రీనాథ్, అంబాపురం సర్పంచ్ గండికోట సీతయ్య తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమాచారం డిజిటలేషేషన్‌పై వర్క్ షాప్




**మచిలీపట్నం రూరల్ మేజర్ న్యూస్ :** విద్యార్థుల పూర్తి సమాచారం ను క్రోడీకరించి డిజిటలీషేషన్ చేసే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం చేపడుతోందని ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఆచార్య కె రత్న షీలా ఏర్కొన్నారు. సోమవారం కృష్ణా యూనివర్సిటీలో అపార్ ఐడీల మీద అవగాహన కోసం ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ మొత్తాన్ని డిజిటైజ్ చేసే క్రమంలో విద్యార్థుల రికార్డులు అన్నిటిని డిజిటలైజేషన్ చేయడం కోసం ఆధార్ తరహాలో వన్ నేషన్ – వన్ స్టూడెంట్ ఐడి పేరుతో అపార్ ఐడి అనే ఒక స్టూడెంట్ అకడమిక్ ఐడి ని విద్యార్థుల ఫోన్ నెంబర్‌తో అనుసంధానం చేసి రూపొందించడం జరుగుతుందన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ మాట్లాడుతూ ఆపార్ ఐడి ని ఉపయోగించుకుని ముందు ముందు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడినుండి అయినా విద్యార్థులు వాళ్ళ సర్టిఫికెట్లను డౌన్లోడ్ చేసుకునే సదుపాయం ఉంటుందన్నారు. ఈ అవగాహనా సదస్సుకు ఆంధ్ర కేసరి, ఆచార్య నాగార్జున, కృష్ణా యూనివర్సిటీ పరిధిలోని వివిధ అటానమస్ కళాశాలల్లో అపార్ ఐడీలో పర్యవేక్షించే సమన్వయకర్తలు హాజరవగా, ఢిల్లీ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమన్వయకర్త రోహిత్ కశ్యప్, జోనల్ సమన్వయకర్త రవి పాండే పాల్గొని ఈ అపార్ ఐడి ల మీద వివిధ కళాశాల నుండి వచ్చిన వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నుండి అనిల్ కుమార్, ఎల్లారెడ్డి హాజరయ్యారు. ముగింపు కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఈ అవగాహనా సదస్సుకు సమన్వయకర్తగా డా. ఎం బాబురెడ్డి వ్యవహరించారు.



## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామానికి చెందిన పలువురికి స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. గ్రామానికి చెందిన షేక్ మున్నికి 25 వేల రూపాయలు, జువ్వనపుడి అమృతమ్మకు 37,292 రూపాయల వంతున మంజూరైన చెక్కులను ఆయన స్వయంగా వారికి అందజేసి ప్రస్తుత వారి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే

**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యలకుర్రు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను స్థానిక శాసనసభ్యులు గొర్ల కుమార్ రాజా సోమవారం ఆయా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా అందజేశారు. గ్రామానికి చెందిన పరసా దానియేలు కు 42,292 రూపాయలు, కోడే రమేష్ కు 78,916 రూపాయలు వంతున ఆర్థిక సహాయం మంజూరు కాగా ఆ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పివి.ఫణికుమార్‌ను సత్కరించిన బండి రామకృష్ణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డీ సీ ఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ ను బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి. వి. ఫణి కుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా వారి స్వగృహంలో కలసి కూటమి ప్రభుత్వంలో భాగంగా మచిలీపట్నం జనసేన పార్టీ నుండి రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గా తన పేరును ప్రతిపాదించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన పి. వి. ఫణి కుమార్ ను డీ సీ ఎం ఎస్ చైర్మన్, బండి రామకృష్ణ మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ చైర్మన్, మచిలీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్, బండి రామకృష్ణ మాట్లాడుతూ, బ్రాహ్మణులలో ఎంతోమంది నిరుపేదలు ఉన్నారని వారికి బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా వచ్చే పథకాలను అందిస్తూ, నిరుపేద బ్రాహ్మణులకు భరోసా కల్పిస్తూ వారికి అండగా ఉండాలని ఫణి కుమార్ కు బండి రామకృష్ణ సూచించారు. జనసేన పార్టీ నుండి ఏ విధమైన సహకారం కావాలన్నా అందిస్తామని ఫణి కుమార్ కు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో కష్టపడి పని చేసే వారికి పదవులు వస్తాయి అనడానికి నిదర్శనమే ఫణి కుమార్ అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజల పక్షాన పోరాటం చేశారని వైసీపీ ప్రభుత్వంలో అనేక కేసులను ధనబలం కుల బలం లేకపోయినా గుండె బలంతో ఎదుర్కొన్నారని బ్రాహ్మణ సామాజిక వర్గంలో ఒక శిఖరంలా ఎదిగాడని రామకృష్ణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు, గడ్డం రాజు, జిల్లా విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ నెంబరు, గుమ్మడి విద్యాసాగర్ (అక్బర్), మాజీ గవర్నమెంట్ న్యాయవాది, గుమ్మడి సుబ్బారావు, బ్రాహ్మణ సంఘం నాయకుడు వేమూరి పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## అంగవైకల్య బాలికకు ఆర్థిక సహాయం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సోమవారం మచిలీపట్నం ఇంగ్లీష్ పాలెంకు చెందిన ఎస్ కే జరీనా వల్ల అమ్మాయి గౌసియా పుట్టడమే అంగ వైకల్యంతో పుట్టినారు. గత కొంత కాలంగా పాప ట్రీట్మెంట్ కోసమని గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఉంటున్నారు. వీరి కుటుంబ పోషణ చాలా భారంగా మారినది స్ఫూర్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ నీలపాల ఫణి వేరే వారిని పలకరించుటకు వెళ్లి అక్కడ ఈ పాపను చూడటం జరిగినది. కనుక స్ఫూర్తి ఫౌండేషన్ వారు స్పందించి వీరి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించి స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులను అడుగగా వెంటనే స్పందించి దాతలు సోమవారం వీరి కుటుంబానికి 6000 రూపాయిలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు, గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది కే.స్వర్ణలత, యం రజిని కుమారి, జి.లీలావతి పాల్గొన్నారు. ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చిన స్ఫూర్తి ఫౌండేషన్ వారికి గవర్నమెంట్ హాస్పిటల్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు., ఎస్ కే జరీనా కుటుంబ సభ్యులు స్ఫూర్తి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఏర్పాటులో అవినీతి

## సీఎం చంద్రబాబును కలిసి వివరిస్తాం

## సమతా సైనిక్ దళ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పిల్లి సురేంద్ర బాబు



**విజయవాడ మేజర్ న్యూస్ :** తనను ఓడించిన రాష్ట్ర ప్రజల మీద కక్ష తీర్చుకోవడానికి జగన్ రెడ్డి కులాల మధ్య చిచ్చులు పెట్టడం మొదలు పెట్టారని.. అందుకోసం శవాలను, విగ్రహాలను వాడుకుంటున్నారని సమతా సైనిక్ దళ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పిల్లి సురేంద్ర బాబు (ఎక్స్ ఆర్మీ) అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏ విధంగా వాడుకుం టున్నాడో వివరిస్తూ.. సమతా సైనిక్ దళ్ ఆంధ్రప్రదేశ్.. ఆధ్వర్యంలో సోమ వారం తమ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిల్లి సురేంద్ర బాబు మాట్లాడుతూ, దళితులకు అగ్రకులాలకు చిచ్చు పెట్టడానికి జగన్ రెడ్డి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కూడా నిస్సిగ్గుగా వాడుకుంటున్నాడన్నారు. రాజధాని ప్రాంతంలో 100 ఎకరాలలో ఉండాల్సిన అంబేద్కర్ విగ్రహాన్ని కేవలం కుల రాజకీయాలు చేయడానికి వీలుగా ఉంటుందనే ఆలోచనతోనే విజయవాడకు మార్చినట్టు అనిపిస్తుందన్నారు. సగం పనులు కూడా చేయకుండా హడావిడిగా ఎన్నికల ముందు ప్రారంభోత్సవం చేశారని ఇది కేవలం దళితులను మోసం చేసేందుకే అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు అని వ్యాఖ్యానించారు. రూ.450 కోట్లు ఖర్చు పెట్టామని చెబుతున్న ఈ విగ్రహం ప్రాంగణంలో ఇప్పటికీ 50శాతం పనులు ఇంకా పెండింగులో ఉన్నాయని, ఇప్పుడు వైసీపీ హయాంలో కాంట్రాక్టర్లుగా నియమించిన తన అనుయాయుల ద్వారా పెండింగ్ పనులు ముందుకు పోకుండా ఆటంకాలు ఏర్పరుస్తూ.. తన వల్ల జరిగిన జాప్యాన్ని, కూటమి ప్రభుత్వం మీదకు నెడుతూ జగన్ రెడ్డి విజయవాడ మాజీ వైసీపీ ఎమ్మెల్యేలతో దొంగ డ్రామా ఆడిస్తునారన్నారు. విగ్రహం నిర్మాణంలో ఘోరమైన అవినీతి జరిగిందని ఆరోపించారు. మొత్తం బడ్జెట్‌లో బాబాసాహెబ్ విగ్రహానికి ఖర్చు చేసింది కేవలం రూ.60 కోట్లు మాత్రమేనని.. మిగతా అంతా చుట్టు పార్కు అభివృద్ధికి ఖర్చు చేసినట్టు వివిధ జీవోలలో పేర్కొన్నట్టు తెలిపారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం జగన్ రెడ్డి హయాంలో నియమించిన కాంట్రాక్టర్లను అందరినీ తొలగించి, కొత్త వారికి నిర్మాణం, నిర్వహణ పనులు అప్పజెప్పాలని కోరారు. విగ్రహం ఏర్పాటు చాటున జరిగిన అవినీతి మీద ప్రత్యేక విచారణ జరిపించాలని సీఎంను కలిసి వివరిస్తామన్నారు. కార్యక్రమంలో సమత సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవ్వాజి ఫణీంద్ర కుమార్, సహాయ కార్యదర్శి యర్రం సుధీర్, ఉపాధ్యక్షుడు గద్దె శ్రీకాంత్ షిండే, యువజన విభాగం అధ్యక్షుడు పాతగోలుసు సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్ పరిధిలో విస్తృతంగా వాహన, లాడ్జ్ ల తనిఖీలు









**విజయవాడ మేజర్ న్యూస్ :** సోమవారం ఢిల్లీ లో జరిగిన దాడుల నేపథ్యంలో అప్రమత్తమై ఎక్కడా ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు డి.సి.పి. పర్యవేక్షణలో ఏ.సి.పి.లు.ఇతర పోలీస్ అధికారుల, సిబ్బంది తో కలిసి పోలీస్ కమీషనరేట్ లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమిషనరేట్ పరిదిలోని అన్నీ పోలీసు స్టేషన్ల పరిదిలోని అన్నీ లాడ్జిలను విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. పోలీసు అదికారులు లాడ్జీలలోని ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, లాడ్జీలలో బస చేసిన వ్యక్తులను ప్రశ్నిస్తూ వారి వివరాలపై ఆరా తీయడం జరిగింది. అదేవిధంగా లాడ్జీలలో ని రిజిస్టర్ ను పరిశీలించారు. లాడ్జీల నిర్వాహకులు అనుమానితులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. లాడ్జి పరిసరాలు స్పష్టంగా కనిపించేలా సి.సి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.





## గన్నవరంలో దూసుకుపోతున్న పి.ఆర్.కె ఫౌండేషన్

### ఉంగుటూరు మండలం ఆముదాలపల్లిలో బడ్డీ కొట్టు ప్రారంభం

**గన్నవరం, నవంబర్ 10, మేజర్ న్యూస్ :** సామాజిక సేవా కార్యక్రమాలతో గన్నవరం నియోజకవర్గంలో పిఆర్‌కె ఫౌండేషన్ మరో ముందడుగు వేసింది. ఉంగుటూరు మండలం ఆముదాలపల్లి గ్రామంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలుగుదేశం కార్యకర్త రేపల్లీ వెంకటేశ్వరరావుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బడ్డీ కొట్టు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధన రావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి బడ్డీ కొట్టును ప్రారంభించారు. అనంతరం పిఆర్‌కె ఫౌండేషన్ అధినేత పారా రామకృష్ణ మాట్లాడుతూ.. "సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం మా ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం. ప్రతి గ్రామంలో ఇలాంటి చిన్నతరహా వ్యాపారాలను ప్రోత్సహిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, టీడీపీ నాయకులు గుత్తా అనిల్ బాబు, దాసరి వెంకట రంగారావు, వెంకటరత్నం, సీతారామయ్య, బీజేపీ నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## చట్టబద్ధ దత్తత ఒక వరం



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 10, మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలకు అనుగుణంగా ఈ ఏడాది నవంబర్ నెలలో దత్తతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని.. ప్రభుత్వాల మార్గదర్శకాలను అనుసరించి చట్టబద్ధంగా దత్తత తీసుకోవడం ఒక వరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులతో కలిసి శ్రీ పింగళి వెంకయ్య హాల్‌లో దత్తత అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దత్తతకు సంబంధించిఎట్టిపరిస్థితుల్లోనూ దళారీలను నమ్మవద్దని.. చట్ట పరంగా దత్తత తీసుకోవడం శ్రేయస్కరమని పేర్కొన్నారు. ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే సమగ్ర బాలల సంరక్షణ పథకం, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖను సంప్రదించవలసినదిగా తెలియజేయుచున్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల దత్తత ఇతివృత్తంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తానా బేగం, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీసీపీవో రాజేశ్వరరావు, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర స్ఫూర్తి మంత్రం వందేమాతరం గీతం



**వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తైన సందర్భంగా విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**

**భవిష్యత్ భారతదేశ, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ప్రేరణదాయకమైన మంత్రం వందేమాతర గీతమని పేర్కొన్న మంత్రి దుర్గేష్**

**దేశ స్వాతంత్ర్య సాధన సంకల్పానికి బలమైన ఊపిరులూదిన గీతాన్ని రాసిన బంకించంద్ర చటర్జీకి ఘన నివాళులు అర్పించిన మంత్రి దుర్గేష్**

**విజయవాడ మేజర్ న్యూస్ :** భవిష్యత్ భారతదేశ, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ప్రేరణదాయకమైన మంత్రం వందేమాతర గీతమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏపీ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, ఎన్టీఆర్ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం సంయుక్త నిర్వహణలో ఏర్పాటు చేసిన 150 వసంతాల వందేమాతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరు కాగా, మంత్రి కందుల దుర్గేష్ కార్యక్రమంలో పాల్గొని తనదైన శైలిలో ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య సాధన సంకల్పానికి బలమైన ఊపిరులూదిన గీతాన్ని రాసిన బంకించంద్ర చటర్జీకి మంత్రి దుర్గేష్ ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడు తూ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రతిధ్వనించిన గీతం వందేమాతరమని, ఆ గీతాన్ని రచించి నేటికి 150 వసంతాల సుందర స్వప్నం మనముందుంది అన్నారు. ఎందరిలోనో చైతన్యాన్ని రగిలించిన ఈ గీతం నేటికి 150 వసం తాలు పూర్తిచేసుకోవడం గర్వించాల్సిన విషయమన్నారు. ఈ సందర్భంగా 2025 నవంబర్ 10 నుండి 2026 నవంబర్ 10 వరకు సంవత్సరం పాటు ఈ గీతాన్ని ప్రతి పాఠశాలల్లో, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సామూహికంగా పాడి అభిమానాన్ని, గౌరవాన్ని చాటేందుకు పిలుపునిచ్చిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అసేతు హిమాచలం కూడా మనందరి గొంతులో వందేమాతరం ప్రతిధ్వనించాలని ప్రధాని నరేంద్రమోదీ అందరిలో దేశభక్తిని పెంపొందించేలా ఈ కార్యక్రమానికి పిలుపునివ్వడం ఆనందంగా ఉందన్నారు. పరాయి పాలనకు చరమగీతం పాడి, స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం ఉద్యమాలు చేసి ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన త్యాగధనుల కృషి వల్లే మనం స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్నామని, ఈ క్రమంలో స్వాతంత్ర్య ఉద్యమానికి జవజీవాలు అందించిన వందేమాతరం గీతాన్ని వినగానే దేశభక్తి ఉప్పొంగుతుందని, రోమాలు నిక్కబొడుచుకుంటాయన్నారు. జాతిని జాగృతపరిచిన ఈ వందేమాతరం అజరామరంగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. స్వాతంత్ర్య సమరం ప్రారంభించిన తొలినాళ్లలో బాలగంగాధర్ తిలక్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి అతివాద నాయకులకు, గోపాలకృష్ణ గోఖలే, మహాత్మాగాంధీ లాంటి మితవాదులకు జీవగర్రగా నిలిచిన ప్రధాన గీతం వందేమాతరం అని వివరించారు. నెల్సన్ మండేలా లాంటి విప్లవనాయకులు సైతం మహాత్ముడు రూపొందించిన సత్యాగ్రహాన్ని స్ఫూర్తిగా తీసుకున్నారన్నారు. యావద్భారతం స్వరాజ్య సాధనకు మూకుమ్మడిగా వేసిన అడుగులకు సరికొత్త ఉద్యమ వేదిక, స్ఫూర్తి గీతిక 'వందేమాతరం' అన్నారు. స్వాతంత్ర్యానంతరం కూడా 'వందేమాతరం' నిత్యస్ఫూర్తిని రగిలిస్తూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పించిన ఆత్మనిర్భర భారత నిర్మాణానికి మార్గదర్శిగా నిలుస్తోందని పేర్కొన్నారు. అటువంటి వందేమాతరం గీతం కోసం కార్యక్రమం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందించిన స్ఫూర్తిని ప్రత్యేకంగా తీసుకోవాలన్నారు. యువత ఈ గీతాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

# అనధికార నిర్మాణాలపై చర్యలు తప్పవు

**నిర్మాణాలకు అనుమతులతులు తప్పనిసరి : చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్**







**విజయవాడ కార్పొరేషన్, నవంబర్ 10, మేజర్ న్యూస్ :** అనధికార కట్టడాలను తొలగించామన్నారు విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్. సోమవారము ఉదయం విద్యాధరపురంలోని రోటరీ నగర్ రోడ్, కబేళ వద్ద, నిమ్మగడ్డ సోమశేఖర వారి వీధి మొగల్రాజపురం వద్ద గల అనధికార కట్టడాలను విజయవాడ నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్ మాట్లాడుతూ నగరంలో ఉన్న అనధికార కట్టడాలను సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని, ప్లాన్ లేకుండా కట్టిన కట్టడాలను సిబ్బంది తొలగిస్తున్నారని అందులో భాగంగా విద్యాధరపురంలోని పెంట్ హౌస్, మొగల్రాజపురంలోని రేకుల షెడ్డు ను తొలగించినట్లు వివరించారు.

# తుఫాను నష్టాలపై గన్నవరంలో కేంద్ర బృందం సమీక్ష






**గన్నవరం, నవంబర్ 10, మేజర్ న్యూస్ :** సోమవారం మధ్యాహ్నం గన్నవరం ఎంపీడీవో కార్యాలయంలో మొంతా తుఫాను నష్టాలపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను అంతర మంత్రిత్వ కేంద్ర బృందం పరిశీలించింది. కేంద్ర వ్యవసాయ రైతుల సంక్షేమ శాఖ సంచాలకులు డా. కే. పొన్ను సామి నేతృత్వంలో జిల్లాలో పర్యటించిన ఈ బృందం, తుఫాను కారణంగా దెబ్బతిన్న వరి పంటలు, ఉద్యాన తోటలు, ఇళ్లు, పడవలు, చేపలు పట్టు వలలు, రహదారులు, విద్యుత్ స్తంభాలు, పశువుల పాకలు, చనిపోయిన పశువులు వంటి విభిన్న రంగాల్లో జరిగిన నష్టాలను సమీక్షించింది. అదే విధంగా ప్రజల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన సహాయక శిబిరాలు, నిత్యావసర సరుకుల పంపిణీ చర్యలపై కూడా కేంద్ర బృందం విశ్లేషణ చేపట్టింది. కేంద్ర బృందంలో హైదరాబాద్ సెంట్రల్ వాటర్ కమిషన్ జలవనరుల మంత్రిత్వ శాఖ సంచాలకులు శ్రీనివాసు బైరి, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖ ఉపసంచాలకులు ఆర్తి సింగ్, గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ సంచాలకులు మనోజ్ కుమార్ మీనా పాల్గొన్నారు. జిల్లాలో తుఫాను వలన జరిగిన నష్టాల వివరాలను జిల్లా కలెక్టర్ డి.కే. బాలాజీ కేంద్ర బృందానికి వివరించారు. ఈ పర్యటనలో రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు, పౌర సరఫరాల సంస్థ ఎండి ఢిల్లీ రావు, సంయుక్త కలెక్టర్ ఎం. నవీన్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు, గుడివాడ ఆర్డీఓ జి. బాలసుబ్రమణ్యం, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, మత్స్యశాఖ జేడీ అయ్యా నాగరాజా, గృహ నిర్మాణ నోడల్ అధికారి పోతురాజు, ఉద్యాన అధికారి జె. జ్యోతి, జలవనరుల శాఖ ఎస్.ఈ. మోహన్ రావు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, పంచాయతీరాజ్ ఎస్.ఈ. రమణ రావు, శాస్త్రవేత్త సత్యనారాయణ, ఘంటసాల కెవికె సమన్వయకర్త సుధారాణి, గన్నవరం తహసిల్దారు శివయ్య, ఎంపీడీవో స్వర్ణలత తదితర అధికారులు పాల్గొన్నారు.

# వన సమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు టౌన్ బాబుజీ పేట గౌడ రామాలయం వద్ద జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనంతరం అన్న సమారాధనలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డన చేశారు. అనంతరం భక్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదికి ఒకసారి ఇటువంటి సహపంక్తి భోజనాలు, వన సమారాధనలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. తొలుత గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఈత పోటీలలో**

# విజయం సాధించిన మహిత విద్యార్థి రామ్ మణికంఠ





**విజయవాడ, నవంబర్ 10, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న 69వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఈత పోటీలు విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో ఉన్న ఆక్వాటెక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగాయి. ఈ పోటీలలో మహిత ఇంగ్లీష్ మీడియం స్కూల్, బాలాజీనగర్ విద్యార్థి రామ్ మణికంఠ అండర్ 14, 200 ఐ. ఎం, 200 బటర్ ఫ్లై, 100 బటర్ ఫ్లై విభాగాలలో ప్రథమ స్థానం సాధించాడు. ఈ పోటీలలో విజయం సాధించిన వారు ఈ నెల చివరలో ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలలో రాష్ట్రం తరపున పాల్గొంటారు అని పాఠశాల డైరెక్టర్ & ప్రిన్సిపాల్ దేవినేని వరలక్ష్మి తెలియచేశారు.

ఇలాంటి విజయాలను రామ్ మణికంఠ ఇంకెన్నో అందుకోవాలని అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, జిల్లా విద్యాశాఖ అధికారి, విశాఖ జిల్లా పిడి సతీష్, పాఠశాలల పీడీలు, వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి రామ్ మణికంఠను స్కూల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, డీన్ సురేశ్ కుమార్, క్లాస్ టీచర్ రాజేశ్వరి, ఇతర ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.




## నైతిక విలువలు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు చేరాలి

**టీడీపీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపిచంద్**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విద్యార్థులు నైతిక విలువలు, క్రమశిక్షణ నిజాయితీతో పట్టుదలగా చదివి ఉన్న స్థితి నుండి, ఉన్నత స్థితికి ఎదగాలని టీడీపీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు.స్థానిక బైపాస్ రోడ్ లోని కృష్ణవేణి ఐటిఐ కాలేజీ విద్యార్థులతో సమావేశమైన గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి సమాజం పట్ల బాధ్యతగా ఉంటూ ముందుకు వెళ్ళినప్పుడు వారి జీవితం ఎంతో గొప్పగా ఉంటుందని గోపీచంద్ పేర్కొన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, ఫణి కుమార్ చిన్నతనం నుండి ఎంతో కష్టపడి సమాజంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ కు రాష్ట్ర డైరెక్టర్ అవడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఫణి కుమార్ మాట్లాడుతూ తనకు వచ్చిన ఈ పదవి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పరిచయాలు పెంచుకుని, చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన "పి ఫోర్" విధానం ద్వారా విద్యార్థులకు అండగా నిలబడతానన్నారు. నిరుపేద బ్రాహ్మణ విద్యార్థులకు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా పథకాలు అందేలా లబ్ధి చేకూరుస్తానన్నారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా నూతనంగా నియమితులైన పి. వి. ఫణి కుమార్ ను, గొర్రెపాటి గోపీచంద్ ను, కాలేజీ కరస్పాండెంట్ కొత్త గుండు రమేష్ సోమవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా సత్కరించారు. ఐటిఐ కాలేజ్ కరస్పాండెంట్, కొత్త గుండు రమేష్, కాలేజీ ప్రిన్సిపాల్, దేవి హిమబిందు, కాలేజీ డైరెక్టర్స్, యామిని భాగ్యలక్ష్మి, రామలక్ష్మి, ఐటిఐ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## లంకపల్లి సి.ఎస్.ఐ చర్చ్ ప్రార్థనలో డా. వల్లభనేని వంశీ



**గన్నవరం (ఉంగుటూరు), మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలంలోని లంకపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కాకుల సుజాత, గ్రామ కన్వీనర్ కాకుల అశోక్ ఆహ్వానం మేరకు గన్నవరం మాజీ శాసనసభ్యులు డా. వల్లభనేని వంశీ సి.ఎస్.ఐ చర్చ్‌లో జరిగిన ప్రార్థన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమై వారిని ఆశీర్వదించిన వంశీ, గ్రామ అభివృద్ధి, సామరస్యతపై స్ఫూర్తిదాయకంగా మాట్లాడారు.

## పెద్దమద్దాలిలో కుంతీదేవి సంబరాలలో ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామంలో జరిగిన కుంతీదేవి సంబరాలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999